
# కత్తిసాము

పూర్వం రాజుల సైన్యంలో ప్రత్యేకంగా కత్తి యుద్ధం చేయు ఒక దళం ఉండేది. రాజులు కూడా కత్తిసాములో ప్రావీణ్యం సంపాదించినవారై ఉండెవారు. ఇటువంటి పూర్వవైభవం ఉన్న ఈ కళ ప్రస్థుతం మాజీ జమిందారుల వద్ద ఆదరించబడుచున్నది. పూర్వం రాజు లేక జమీందారు సైన్యంలో ఉన్నవారియొక్క కొద్దిమంది వారసులు వారి వంశపారంపర్యంగా వచ్చుచున్న కళను వదలిపెట్టక కొనసాగించుచున్నారు.

ప్రస్థుతం విజయనగరపు రాజులైన గజపతులు మరియు కార్వేటి నగరం సంస్థానములు ఈ కళను పోషిస్తున్నారు.



"గరేజా" అను కత్తి యుద్ధంలో ఒకమనిషి ఒక చేతిలో రెండు కత్తులను రెండవ చేతిలో రెండు కత్తులను పెట్టుకొని మొత్తం నాలుగు కత్తులతో యుద్ధం చేస్తాడు. ఇవియేకాక ఒక దారానికి కూరగాయను కట్టి దారాన్ని తెగకుండా ఆ కూరగాయను రెండుగాచేయుట, ఒకని పొట్టపై కొబ్బరికాయను పెట్టి పొట్టకు ఏమాత్రం దెబ్బతగలకుండా రెండుగా కత్తితో పగులగొట్టుట, తమలపాకును మనిషి పొట్టపై పెట్టి పొట్టకు దెబ్బ తగలకుండా రెండుగా కత్తిరించుట మొదలైన విన్యాసాలు చేస్తారు.